## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.03.11.2017.**

# <u>ఇంట్లో దొంగతనానికి పాల్పడిన నిందితుడి అరెస్ట్</u>

## *అతని వద్దనుండి రూ.22 వేలు విలువ చేసే బంగారం మరియు వెండి స్వాధీనం*

ఉయ్యూరు టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి, తోట్లవల్లూరు రోడ్డు, చిన్న వంతెన సెంటర్ వద్ద గల ఒక ఇంటిలో రాత్రిసమయంలో తలుపులు తెరచి ఉండటం గమనించి ఇంటిలోకి ప్రవేసించి బంగారం మరియు వెండి వస్తువులను దొంగిలించిన నిందితుడిని ది.03.11.17న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచరం మేరకు అతనిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి రూ.22 వేలు విలువ చేసే బంగారం మరియు వెండి స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో...విజయవాడ, ఉయ్యూరు టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తోట్లవల్లూరు రోడ్డు శ్రీనివాస కాలేజ్ చెందిన మామిడి భాను ప్రసాద్ (19) టాఫీ పనిచేస్తాడు చెడు వ్యసనాలకు అలవాటు పడి తేలికగా డబ్బులు సంపాదించాలని, ఈ క్రమంలో ది.25.10.2017న ఉయ్యూరు టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తోట్లవల్లూరు రోడ్డు, చిన్న వంతెన వద్ద రాత్రి సమయంలో తలుపు తెరచి ఉన్న ఇంటిని గమనించి ఇంట్లోకి ప్రవేసించి బంగారం మరియు వెండి వస్తువులు దొంగిలించినాడు దానిని అమ్ముకుని దానిద్వారా వచ్చే నగదుతో తన వ్యసనాలను తీర్చు కోవచ్చు అనుకున్నాడు.

ఈ నేపథ్యంలో ఉయ్యూరు పోలీస్‌స్టేషన్‌లో భాదితుడు సైయద్ గఫూర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసువారికి పంపగా సి.సి.ఎస్ పోలీసువారు పాతనేర్తులపైన నిఘాపెట్టగా ఈ క్రమంలో వన్‌టౌన్ శివాలయం వీధిలో దొంగిలించిన బంగారం మరియు వెండి వస్తువులను మామిడి భాను ప్రసాద్ (19) అమ్ముచుండగా సి.సి.ఎస్ పోలీసువారికి రాబడిన సమాచారం మేరకు అతిని ది.03.11.17న అరెస్ట్ చేసి, అతని వద్దనుండి రూ.22 వేలు విలువ చేసే బంగారం మరియు వెండి స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --